తెలుగు కథానిక నూరేళ్ళు — రాజ్యలక్ష్మి ఫౌండేషన్ వారి కథల పోటీలో బహుమతి పొందిన కథ

# గొప్పవాళ్ళు

**నం**బరేదో డయల్ చేయబోతూ, హాల్లోకివచ్చిన భర్తని చూసి ఆగింది రజిత.

"ఏమిటి అప్పుడే రెడీ అయ్యారీ వేళ?" అడిగింది ఆశ్చర్యంగా.

"మేస్త్రీ దగ్గరకి వెళ్ళాలి. ఇప్పుడయితేనే ఇంటి దగ్గర దొరుకుతాడు". అన్నాడు కృష్ణారావు.

"మేస్త్రీ దగ్గరకి మీరెళ్ళడమేమిటండీ?" చికాగ్గా అంది. చిన్నగా నవ్వాడు.

"పనులవ్వాలంటే కొన్ని తప్పవు మరి" అన్నాడు సోఫాలో కూర్చుంటూ.

"గుమస్తాలున్నారుగా. అయినా ఎట్లాగూ బిల్డింగు దగ్గరకు వస్తాడుగా?" అడిగింది డయల్ చేస్తూ. ఒక వర్కర్ దగ్గరకి తన భర్త వెళ్ళడమంటే సమాధాన పడలేకపోతున్నదామె.

"లేదులే. ఆయనో పెద్ద ఇంజనీరైపోయాడీ మధ్య. ఒకేసారి రెండు మూడు బిల్డింగులొప్పుకో వడం – పనివాళ్ళని ఇద్దరుముగ్గురుగా సర్దడం– తాను ఒక్కో చోట కాసేపు వుండడం. వర్కు స్లో అయితే ఖర్చు పెరగడమే. మనకు ఎక్కువ మందిని పంపి త్వరగా ముగిస్తాడో, మరొకర్ని మాట్లాడుకోమంటాడో తేల్చుకోవాలి" అన్నాడు.

పని మనిషి యాపిల్ జ్యూస్ తెచ్చిచ్చింది ఇద్దరికీ.

"ఈ నంబరు ఎప్పుడూ ఎంగేజ్డే. పొద్దున్నే ఈ మహాతల్లి ఎవరితో హస్కు వేసుకుందో" విసుక్కుంది.

ఏదో కామెంటు చేయబోయి ఊరుకున్నాడు.

"రాజా, మైత్రీ లేచారా?" అడిగింది పని మనిషిని.

"లేచారమ్మగారూ. నాగమణి స్నానం చేయిస్తున్నది"

"వేగంగా డ్రస్సు వేయమను. వాన్‌వాడు గొడవ పెడ్తాడు" అంది రజిత.

ఇద్దరూ తాగిన గ్లాసులు తీసికెళ్తూ. "బాబుగారూ. పెద్ద బాబుగారు తమర్నడిగారు" అంది పనిమనిషి.

"ఇది మూడోసారి ఆయన కబురుపెట్టడం – ఏదో పెద్ద పనున్నట్లు" హేళనగా అంది – మళ్ళీ డయల్ చేస్తూ.

"ఏమిటో సంగతి. అడగకపోయినావా" అన్నాడు కృష్ణారావు.

"సర్లెండి. ఆయనకేమీతోచక ఎవరో ఒకర్ని పిలుస్తుంటాడు. నాకెక్కడ తీరుబడి" అని – లైన్లో అవతలి కంఠం విని

"హల్లో సునీ. నేనే" అంది.

"ఏం లేదు. ఆ కుక్ విషయం రిమైండు చేద్దామని"

"ఏవుమర్చిపోవులే. ఫంక్షన్ ఎల్లుండేగా. అందుకని"

> ఆ చిన్న గదిలోనే 'ఆయన' అని ఆమె సంబోధించిన కృష్ణారావు తండ్రి వుంటున్నాడు. గత రెండు నెలలుగా అనారోగ్యంతో బెడ్‌మీద వున్నాడాయన. ఒకప్పుడు వందమంది వర్కర్స్‌నీ మూడు వ్యాపారాల్నీ నియంత్రించిన మనిషి! తండ్రి తనకిచ్చిన ఆస్తిని పది రెట్లు పెంచిన మనిషి. కానీ, పెరిగే వయసునీ, తరిగే ఆరోగ్యాన్నీ మాత్రం 'కంట్రోల్' చేయలేక పోయాడు.

"కావాల్సిన సరుకులు – సరంజామా – సర్వర్లు. అంతా వాళ్ళనే తెచ్చుకోమని చెప్పావుగా. అడ్వాన్సేమైనా కావాలంటే వచ్చి తీసికెళ్ళమను"

"అలాగే" ఫోన్‌పెట్టేసింది.

"సింపుల్‌గా చేస్తే మంచిదేమో. బిల్డింగుకి చాలా అవుతున్నది"

గొణిగినట్లు అన్నాడు.

"మీ పొదుపు ఇక్కడ పాటించకండి. మనకున్నది ఇద్దరు. వాళ్ళ బర్త్‌డేలు కూడా గ్రాండ్‌గా చేయలేమా! మీ సంగతేమోగాని, నేను తలెత్తుకోలేను మా ఫ్రండ్సు సర్కిల్లో"

అంది ఈసడింపుగా. నోటు బుక్కుని చేతిలోకి తీసుకుంటూ.

నిట్టూర్చబోయి, బలవంతాన ఆపుకున్నాడు. లేకపోతే మరో కామెంటు విసుర్తుంది.

లేచి బైటకు వెళ్తూ, గుర్తొచ్చి ఆగాడు. ఆ హాలుకొక మూలనున్న చిన్న గదిలోకి నడిచాడు.

"త్వరగా బైట పడండి. ఆయన సొద ఒక పట్టాన అవదు"

వెనుక నుండి హెచ్చరించింది రజిత పెద్దగా.

ఆ చిన్న గదిలోనే 'ఆయన' అని ఆమె సంబోధించిన – కృష్ణారావు తండ్రి వుంటున్నాడు. గత రెండు నెలలుగా అనారోగ్యంతో బెడ్‌మీదున్నాడాయన. ఒకప్పుడు వంద మంది వర్కర్సుని మూడు వ్యాపారాల్ని నియంత్రించిన మనిషి. తండ్రి తనకిచ్చిన ఆస్తిని పది రెట్లు పెంచిన మనిషి. కాని – పెరిగే వయసునీ,తరిగే ఆరోగ్యాన్ని మాత్రం కంట్రోలు చేయలేకపోయాడు.

కృష్ణారావు గదిలోకి రాగానే అశుభ్రమైన వాసనవచ్చింది.

'ఆమె వచ్చి ఐదునిమిషాలు నిలబడగలిగితే, పనివాళ్ళు శుభ్రంగా చేస్తారు. ఆవిడకా ఓపికా, ఇంట్రెస్టూ లేవు. తనేమో బిజీ అయిపోయాడు వ్యాపారాల్లో. పైగా మరో బిల్డింగు పనీ ప్రారంభించాడు. ఇహ ఇక్కడ పని వాళ్ళది ఇష్టారాజ్యం' నిట్టూర్చాడు.

"ఏమిటి పిలిచారట?"

అడిగాడు ఇబ్బందిగా నిలబడి.

తండ్రి కళ్ళెత్తి కొడుకుని చూశాడు. అంత ఆనారోగ్యంలోనూ, తన మనసూ, చెవులూ పన్జే

తెలగరెడ్డి పుల్లయ్య

శ్రీముఖ దీపావళి కార్యక్రమం – నవంబరు 13, 1993
న్యూ బ్రన్స్‌విక్ హైస్కూల్, న్యూబ్రన్స్‌విక్, న్యూజెర్సీ
నాటిక,పాటలు,నృత్యాలు ఎన్నెన్నో:కార్యక్రమంలో పాల్గొనదలచినవారు: సన్యాసిరాజు (908) 985–0577 విందుకు సహాయం చేయదలచినవాళ్లు: లక్ష్మి (908) 906–8950 లను పిలవండి.

యడం – శిక్షగానే భావిస్తున్నాడాయన. తన అనారోగ్యం కంటే, ఇంట్లో వాళ్ళ నిర్లక్ష్యమే అమితంగా బాధిస్తున్నది. అందుకే ఏదో చెబ్దామనుకుని కూడా అనవసరం అని భావించి ఆగిపోయాడు.

తండ్రి చేయి గుండెల మీదుండడం చూసి

"గుండెల్లో నొప్పా? డాక్టర్ని రమ్మంటాను. ఉన్న బాధలన్నీ ఆయన్తో చెప్పండి"

అన్నాడు కృష్ణారావు.

"వస్తాను. పన్లతో బిజీగా వున్నాను"

అంటూ బైటకు నడిచాడు.

ఆయనవిచారంగా కొడుకు వెళ్ళిన వైపు చూస్తుండిపోయాడు. జీవితమంతా శ్రమించి తనుకూడ బెట్టిన లక్షలు – ఈ వయస్సులో తనకెందుకుపయోగపడుతున్నాయని – ప్రశ్నించుకుంటున్నాడిప్పుడు.

ఇంకా గెస్టు లిస్టుతో సతమతమవుతున్న రజిత తలెత్తింది భర్తని చూసి.

"ఏమండోయ్. కారు అట్టే పెట్టండి. నాకు పన్లున్నాయి" అంది.

నిశ్శబ్దంగా తల ఊపి మళ్ళీ తన గదిలోకి వెళ్ళి స్కూటరు తాళాలు తీసుకున్నాడు.

"ఇలాంటి ఇరుకు సందుల్లో మనుషులెలా వుంటున్నారో" అని ఆశ్చర్య పోయాడు కృష్ణారావు.



Srimukha Deepavali Celebrations - Nov. 13,1993
New Brunswick High School, New Brunswick, NJ
Play, Songs, Dances etc. For participation: Sanyasiraju (908) 985- 0577, For dinner preparations Lakshmi (908) 906-8950

అసలు ఈ వాతావరణంలోకి తనొచ్చే అవసరం కలుగుతుందని కూడా అతనెప్పుడూ ఊహించలేదు. ఎప్పుడో ఆ మేస్త్రీ చెప్పిన గుర్తుల ప్రకారం వెదుకుతూ, ఒక పెంకుటింటి ముందు ఆగాడు. స్కూటరు పక్కకి తీసి గేటు దగ్గరికి వచ్చి పిలవబోతూ ఆగాడు, ఆ మేస్త్రీ ఎదురుగానే కనిపించేసరికి.

కాని అక్కడ కనిపించిన దృశ్యం అతనికి కొత్తగా, కొంత వింతగా అనిపించింది. మేస్త్రీ, మరో ఆడమనిషి, ఒక ముసలి వాడికి స్నానం చేయిస్తున్నారు.

"మీరా సార్. రండి రండి"

కృష్ణారావుని చూసి కంగారుపడి గేటుతీశాడు మేస్త్రీ.

"నీ పనికానివ్వు. నేను బైట నిలబడ్తాలే" అన్నాడు కృష్ణారావు.

"రోడ్డు మీద నుంచోడమేమిటి సార్.ఇక్కడ కూచోండి. అయిపోయింది" అంటూ కుర్చీ తెచ్చి వేశాడు.

ఇబ్బందిగా కూర్చున్నాడు. మొగమాటంగా మరో వైపు చూస్తూ కూర్చున్నా, అంతా ఆశ్చర్యంగా గమనిస్తూనే వున్నాడు.

ఆ వృద్ధుడికి డెబ్బైపైమాటే. ఎముకల గూడు మీద చర్మం లూజుగా వేళ్ళాడుతున్నది. ముఖం పీక్కుపోయి, కళ్ళుగుంటల్లా వున్నాయి, వంటి నిండా చీర కప్పుకున్న ఆడమనిషి మేస్త్రీ భార్యేమో, నీళ్ళు పోస్తున్నది. అతడు సబ్బుతో రుద్దుతుంటే తర్వాత అతడు టవల్తో తుడిచి పంచె చుట్టాడు. ఆ భార్యాభర్తలిద్దరూ ఆ ముసలి మనిషిని సగం నడిపించుకుంటూ, సగం మోసుకుంటూ తీసికెళ్ళి వరండాలో మంచం మీద కూర్చో బెట్టారు.

"మా నాన్నండి. పక్షవాతం వచ్చి ఒక కాలూ చెయ్యీ పడిపోయింది. ఆడవాళ్ళకేమో అలివి కాదు. రోజూ నేను చేయించాల్సిందే"

అంటూ టవల్తో చేతులు తుడుచుకుంటూ వచ్చాడు.

"గొప్పవాళ్ళు తమర్రావడం నాకేం బాగో లేదు సార్. కబురు పెడ్తే నేనే వచ్చేవాణ్ణిగా"

వినయంగా చేతులు నలుపుకుంటూ నిలబడ్డాడు మేస్త్రీ.

తనకంటే అతడే చాలా గొప్పవాడేమోనని మొదటిసారి అనిపించింది కృష్ణారావుకి.

## దగాపడ్డ చెల్లెళ్ళారా!

దగాపడ్డ చెల్లెళ్ళారా!
ఆధునిక యువతుల్లారా!!

వివాహవ్యవస్థను మార్చి
నూతన నిర్వచనాన్ని కూర్చి
కొత్త అర్థాన్నిచ్చి
సాగించాలి జీవన యాంత్రికవలయాన్ని.

అర్థంలేని ఆంక్షలతో
మత మౌఢ్యపు కట్టుబాట్లతో
అణచివేతకు గురిచేస్తే
బానిస బతుకుకు ఎరచేస్తే
మిగిలేదిక ఏముంది?
చీకటింట సుఖమేముంది?

ఆడమనిషంటే అంగడిలో బొమ్మ కాదు
అంగాంగ వర్ణనిస్తూ
అసభ్య రచనలను చేస్తూ
అశ్లీలతను ప్రదర్శిస్తూ
అవమానాలకు గురిచేస్తూ
అమానుషాలకు దారితీస్తూ
చేసే పనులకు స్వస్తి చెప్పాలి
చాటాలి బతుకుకో పరమార్థాన్ని.

ఆడదంటే అబలకాదు
ఆదిశక్తి అవతారమని
చైతన్యానికి ప్రతీక అనీ
జాతికి జీవమనీ
దేశానికి వెన్నెముకనీ
చాటాలి జనానికి
స్ఫూర్తినివ్వాలి మహిళాలోకానికి.

మతగోడలను పగులగొట్టి
కులవ్యవస్థను కూల్చివేసి
వరకట్నాన్ని కాలరాచి
అక్రమాలను అణచివేసి
ప్రతిఘటన కార్చిచ్చును రగల్చి
చెలరేగాలి ప్రభంజనంలా ముందుకు
స్త్రీశక్తికి దీటేలేదని,
దివ్యశక్తిగా ఉద్యమించి,
సమతను సాధించి,
మమతను పెంచి,
మానవతను ఉద్దీపించి,
ఉద్యమిస్తుంది మహంకాళిలా,
నీడనిస్తుంది దగాపడ్డ చెల్లెళ్ళకు
నిర్మిస్తుంది నవసమాజాన్ని వారికి
బాసటగా.

—డా. వకుళాభరణం లలిత
*Hyderabad, AP*

## ఏలుకో

పాలకడలిపై మెత్తని పడగపానుపు వీడి
ఏడుకొండలపై వెలసిన వెంకటేశ్వరా
దేవాదిదేవా దైత్యసంహారా
నిరతము నిన్నే కొలుతునయా ఓ కొండలరాయా
అయినా ఎందుకయ్యా ఇంతవరాకు
ఈ దీనుని మొరవిని రావేలనయ్యా
కరుణించి నన్నేల ఏలుకోవయ్యా కరుణాలవాలా!

ఇహ సుఖములకులోనై
నిన్ను మరచినమాట నిజమయ్యా
మాయతొలగినదయ్యా మర్మము తెలిసినదయ్యా
నీపాదసేవే నాకు శరణమని
తెలుసుకొంటినయ్యా ఓ తిరుమలవాసా!

మకరము కోరలనుండి కరిరాజును కాపాడిన
కరుణామయుడవు నీవేకదయ్యా
పసివాడగు ప్రహ్లాదుని బ్రోచిన పరమాత్ముడవు
నా మొరవినుటకింత కాలహరణమేలనయ్యా
కరకుతనము వీడవయ్య, కనికరము చూపవయ్య
వడ్డికాసులవాడ ఓ వెంకటేశా!!!

వయసుమళ్ళినదయ్య, శక్తి ఉడిగినదయ్య
కనుచూపు తగ్గినదయ్య, కండ కరిగినదయ్య
ఈ తనువు ముగిసేను నీ మోము కనిపిస్తే
నా కోరిక మన్నించి, నాకు దర్శనమిచ్చి
నీ దరి చేర్చుకో వడ్డికాసులవాడ!!!
తిరుమలా రమణ ఓ శ్రీనివాసా
ఏలుకోవయ్య నన్నేలుకోవయ్య

— ఎన్. ఎస్. ఎన్. మూర్తి
*Lexington, KY*

## ఏలాగో నీ దరి చేరాలి

ఏలాగో నీ దరి చేరాలి
ఏలాగైనా చేరాలి.....
శాశ్వత శాంతిని పొందాలి..... ।ఏలాగో।

కామక్రోధముల కోరలు తీసీ
మదమత్సరముల రోసీ....
లోభమోహముల లొంగదీసీ
మనసును నీపై గురి చేసీ.... ।ఏలాగో।

కర్మలు కర్మఫలంబులు సర్వము
నీకే అర్పణ చేసీ...
పాపపుణ్యముల వాసనె లేని
విధాన బ్రతుకును తెలవార్చీ.... ।ఏలాగో।

పూజలు చేశో వ్రతములు చేశో
యజ్ఞయాగముల చేశో....
తలక్రిందుగా తపముల్ చేశో
విసిగించేశో వేధించేశో.... ।స్వాగత।

— మంత్రవాది శ్రీరామమూర్తి
*Edison, NJ*

Srimukha Deepavali Celebrations - Nov. 13,1993
New Brunswick High School, New Brunswick, NJ